

# నగ్నసత్యం

## చిత్తజల్లు మాల

కాలేజీనుండి బయటికి వచ్చాను.
చాలా అలసటగా వుంది.
ప్రాక్టికల్స్ కుదరక చిరాగ్గా కూడా వుంది.
మెల్లిగా బస్‌స్టాండ్‌కు వచ్చి నిల బడ్డాను.
ఏంటో యీ జీవితం? ?

ఎందుకీ చదువులు? దేన్ని వుద్ధరించ డానికి?? ఈ ప్రాక్టికల్స్, యీ రికార్డ్ బుక్స్ నాకు జీవితంలో ఎంతవరకు వుపయోగపడుతుంది? కేవలం ఆర్థిక స్వాతంత్ర్యం, పేరుప్రతిష్ఠలుంటే [illegible] [illegible]వనే తప్ప, మానసికంగా, లౌకిక దృష్టికి అతీతమైన ప్రయోజనం యీ చదువులో లేదనుకొంటుంటే ఏంటో శూన్యంగా, వెలితిగా వుంది మనస్సులో.

నేను బి. ఎస్‌సి చదివేరోజుల్లో మా లెక్చరర్ ఎప్పుడూ చెప్పేవారు జీవితానికి, చదువుకి సంబంధంలేదని. ఎలాంటి మనిషి నయినా — ఏటువంటి చెడ్డవాడినయినా, ఎప్పుడో ఒకప్పుడు—ఒక మంచిమాట కదిలించే మార్పుని యీ పుస్తకాలు, ప్రాక్టికల్స్, యీ సైన్సు ఏవిధంగా కూడ మార్చలేవని అనేవారు.

ఈమాట నిజమేనా?

గుండెల్లో ఎక్కడో—ఏమూలో నిరాశ, నిర్లిప్తత. చల్లగాలి మెల్లగా తట్టి లేపింది నన్ను. కొన్ని నెలల్లో కాబోయే పోస్టుగ్రాడ్యుయేటుని నేను. ఇన్నిరోజులు—కాదు, కాదు—నాకు జ్ఞానం తెలిసిన యీ పదిసంవత్సరాలుగా చదువు తప్ప జీవితానికి యింకే ధ్యేయం, దీక్షలేదని భావించే నాలో యిలాంటి ఆలోచనలు రేగుతున్నందుకు లోలోపలే నవ్వుకున్నాను.

ఇంకా బస్సు రాలేదు.

నాలో చిరాకు యింకొంచెం ఎక్కువ అయింది. చలిగాలి చిరుజల్లుగా మారింది. బస్‌స్టాండులో కొంచెం ఒదిగి నిల్చున్నాను. ఎదురుగా వెళ్తున్న కార్లను, వాన చినుకులను మెత్తగా తుడుస్తున్న వైపర్స్‌ని చూస్తూ, పొద్దున్న పాడుచేసిన ప్రాక్టికల్స్‌నిగూర్చి ఆలోచిస్తున్నాను.

'అమ్మా.'

ఉలిక్కిపడి ప్రక్కకి చూశాను.

'ఎస్.ఎస్.ఎల్.సి పరీక్షకి ఫీజు కట్టాలమ్మా! ఏదన్నా సాయం చేయండి. దయచేసి ఎంతయినా యివ్వండమ్మా!'

ఐదు అడుగులు ఎత్తు, మాసినపొడుగు లాగు, చొక్కాతో నా ప్రక్కన నిలబడి ప్రపంచంలోని దిగులునంతా కళ్ళల్లో ప్రోగు చేసికొని అడుగుతున్న ఆ కుర్రవాడిమాటలు నాలో ఏలాంటి స్పందనని కలిగించలేదు. ఎవరయినా సరే—దీనంగా నా ముందు చేయి జాపితే అప్రయత్నంగా పర్సులోకి చేయిని జార్చే నేను— యీరోజు ఆ కుర్రవాడి మాటలు యాంత్రికంగా వింటూ నిల బడ్డాను.

'అమ్మా!' ఆ పిలుపులో దీనత్వం — అభ్యర్థన—అసహాయత్వం.

అవి గుర్తించినా, నిర్లక్ష్యంగా వీటో చూస్తూ వుండిపోయాను.

'చదువుకునే మీలాంటివాళ్ళే, చదువుకోవాలనుకొనే నాలాంటి వాళ్ళకి సహాయం చేయకపోతే ఎలాగమ్మా! దయచేసి...'

'చాల్చాలేవయ్యా! నీ దొంగమాటలు, నువ్వూను. ఈ విధంగా చదువు— చట్టుబండలంటూ గౌరవంగా భిక్షమెత్తుకోవడం యీ రోజుల్లో ముష్టివాళ్ళకికూడ ఒక ఫ్యాషనయిపోయింది. చదువుకోవాలట. చదివి వీవర్ని ఉద్ధరిస్తావ్?' నాముందు నిలబడివున్న ఒక పెద్దమనిషి ఆ కుర్రవాడ్ని చూస్తూ చీత్కారించారు.

'నిజమే. నేను మాత్రం చదివి వీవర్ని వుద్ధరించాలి? కొన్నివేలమంది సంవత్సరానికి పుట్టుకొస్తున్న పోస్టుగ్రాడ్యుయేటుల్లో నేనొకదాన్ని. అంతే.'

'అమ్మా!' మళ్ళీ ఆ పిలుపులో అవే అర్థాలు, అవే భావాలు.

"ఏంటి? ఏం కావాలి? నా దగ్గర యివ్వడేంలేదు' విసుగ్గా పలికింది నాకంఠం.

'అలాగనకండమ్మా! రేపే జీతంకట్టాలి. చదువంటే నాకెంతో ఆసక్తమ్మా! ఆ కుర్రవాడు ఏదో మాట్లాడుతునేవున్నాడు. ఇంతలో నిండు గర్భిణిలా, క్రిక్కిరిసిన జనంతో బస్సు వచ్చి నిలబడింది.

బస్సుని చూసిన తొందరలో వాడిమాటలేవీ వినిపించుకోకుండా, అతిప్రయత్నంమీద బస్సు ఎక్కేశాను.

నెమ్మదిగా — మనుష్యుల్ని త్రోసుకొంటూ ఒక ప్రక్కగా నిలబడడానికి చోటు సంపాదించాను. నేనుకూడ జీతం కట్టడానికి యీరోజే డబ్బు తెచ్చాను. కాని ప్రాక్టికల్స్ గొడవలోపడి అమాటే మరచిపోయాను.

నాక్కూడ రేపే ఆఖరిరోజు జీతం కట్టడానికి. నేను— ఆ ముష్టికుర్రవాడు యిద్దరం జీతం విషయంలో ఒకే పరిస్థితిలో వున్నాం.

వాడిది చదువే— నాది చదువే.

నేను ఆడదాన్ని— వాడు మొగవాడు.

నాది పోస్టుగ్రాడ్యుయేటుకోర్సు—వాడు టిస్ ఎస్.ఎల్.సి కాని—భగవంతుడు ఆర్థికంగా, సాంఘికంగా మా యిద్దరికీ కలిగించిన భేదం మాత్రం ఎంత విచిత్రమైనది!!

ఇంతలా ఆలోచించే నేను వాడడిగినదేదో ఎందుకివ్వలేకపోయాను?

వాడు కట్టాల్సిన మొత్తం జీతం యిచ్చినా, యీ షణ్మాత్రంకూడ యిబ్బంది పడల్సిన ఆర్థిక పరిస్థితికాదు మాది.

అలాంటప్పుడు ఎంతైనా యివ్వండమ్మా అన్న వాడిమాటలకు కనీసం రెండురూపాయలుకూడ ఎందుకివ్వలేకపోయాను.

అసలు ఎందుకు—ఎందుకివ్వలేకపోయాను?? అంతటి లోభినా?

కాదు—కాదు— మరి???

అనవసరం అనిపించిందేమో!

ఉహు, యిక్కడ అనవసరం— అవసరం అన్న ప్రసక్తే లేదు. నాకివ్వాలని అనిపించలేదు. అంతే. మరే కారణంలేదు. ఎన్నోసార్లు ఎంతోమందికి యిచ్చాను. అలాగే కొంతమందికి కొన్నిసార్లు యివ్వలేదు. అందులో సిద్ధాంకదు.

'టికెట్ ప్లీజ్.'

రెండోసారి ఉలిక్కిపడ్డాను.

ఎదురుగా కండక్టరు!

'నువ్వు చాలా సెన్సిటివ్‌వాలూ! ప్రతి చిన్న విషయాన్ని గురించి అందులో ఎలాంటి ప్రయోజనం లేకపోయినా, గంటల తరబడి ఆలోచిస్తావ్. 'ఆలోచనలు' అన్న సబ్జక్టు అంటూ పెడితే అందులో మొదట నీకే వస్తుంది డాక్టరేట్' అనే పార్వతి మాటలు జ్ఞాపకానికి వచ్చి, మెల్లగా నవ్వుకుంటూ, పర్సుకోసరం చేతిలోని పుస్తకాలని గుండెలదగ్గిరకు తెచ్చాను.

గుండె గతుక్కుమంది!!

పిచ్చిగా కండక్టరువైపు చూసాను.

"నా పర్సు' అప్రయత్నంగ వెలువడింది నా నోటినుండి యీ పొడిమాటలు.

'ఏముందమ్మా!' కండక్టరు కొంచెం కంగారుగా అడిగాడు.

'నా పర్సుపోయింది' నీరసంగా, అయోమయంగా అన్నాను.

ఏంటో గందరగోళంగా వుంది మనస్సు మెదడు, పర్సులో రెండువందల పైనవుంది ఫీజుకి, ఏవో పుస్తకాలకి కలిపి.

ఎస్. ఎస్. ఎల్. సి ఫీజు దానం చేయగల స్థితిలోవున్నా, రెండువందల రూపాయలు పోగొట్టుకుంటే తేలిగ్గా తీసుకొనే ఆర్థికపరిస్థితిమాత్రం మాది కాదని నిశ్చయంగా చెప్పగలను.

'ఎక్కడ పడేశావు? ఎంత డబ్బువుంది?' ఇలాంటి ప్రశ్నలు బయలుదేరాయి బస్సులో.

'ఎక్కే తొందరలో సమయం చూసి, ఆ భిక్షగాడు కొట్టేసి వుంటాడు. వాడి దొంగచూపులు, వాడ్ని చూస్తుంటే నాకు అప్పటినుండే అనుమానంగా వుంది' బస్ స్టాండ్‌లోని పెద్దమనిషి, బస్సులో మిగతా వాళ్ళతో అంటున్నాడు.

పర్సులోని డబ్బు విన్నతర్వాత కండక్టరు బస్సుని ఒక ప్రక్కగా ఆపుచేయించాడు. ఇంతసేపు అవసరం — అనవసరం అన్న ఆలోచనే లేక అనేకరకాలగా ఆలోచించిన నేను—యిప్పుడు ఆలోచించాల్సిన అవసరం యేర్పడేటప్పటికి, ఏం ఆలోచించాలో, ఎలా ఆలోచించాలా తెలియక—శక్తిలేక స్తబ్దుగా నిలబడిపోయాను...

'అమ్మా! అమ్మా!' ఏదో పిలుపు.

ఆ పిలుపులో ఆరాటం, ఆత్రుత!

చివ్వున వెనక్కు తిరిగి బస్సు అద్దంలోనుంచి చూశాను.

బస్‌స్టాండులోని కుర్రవాడు! ఒగర్చుకొంటూ పరుగెత్తుకొని వస్తున్నాడు. వాడిచేతిలో నా పర్సు!!

గబగబా అందర్నీ త్రోసుకొని, ఒక్క అంగలో బస్సు దిగి, వాడ్కి కభిముఖంగా రెండడుగులు వేశాను.

'అమ్మా! మీరు బస్సు ఎక్కుతూంటే పర్సు జారి క్రిందపడిపోయింది. మీరు చూసుకోలేదు. నేను పిలుస్తున్నా వినిపించుకోలేదు. ఇంతలో బస్సుకదిలి వెళ్ళిపోయింది. అందుకని బస్సు వెనుకనే పరిగెత్తుకొంటూ వచ్చాను' ఒక ప్రక్క ఆయాసంతో ఎగశ్వాస పీలుస్తున్నా — గబగబా మాట్లాడేశాడు.

నెమ్మదిగా పర్సుతీసుకొంటూ వాడి కళ్ళల్లోకి చూశాను.

ఎలాంటి వికారం లేకుండా నా కళ్ళ

# ఆంధ్రసచిత్రవారపత్రిక

# డిటెక్టివ్ నవలల పోటీ!

## ఉత్తమ రచనకి

## రు. 1,116 బహుమతి

*డిటెక్టివ్ నవలా రచయిత(త్రు)లకి మంచి అవకాశాన్ని, ప్రోత్సాహాన్ని కలిగించడానికి ఈపోటీ నిర్వహిస్తున్నాము. పోటీలో ఉత్తమ నవలగా ఎన్నికైన రచనకి రు. 1,116 లు బహుమతి యిస్తాము. రచయిత(త్రు)లందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని పోటీలో పాల్గొని దీనిని జయప్రదం చెయ్యగలరని ఆశిస్తున్నాము.*

## నిబంధనలు

1. పోటీకి పంపే నవలలు 75 అరఠావు (ఎక్సర్‌సైజు నోట్‌బుక్ పేజీకి రెట్టింపు) పేజీలకి మించి ఉండరాదు. కాగితానికి ఒకవైపునే సిరాతో రాయాలి.

2. రచనలు వాస్తవానికి దగ్గరగా ఉండి, తెలుగుదనం నిండి ఉండాలి. స్వంతరచనలు తప్ప అనువాదాలు, అనుసరణలు అయి ఉండకూడదు. ఇంతకుముందు ప్రచురణ అయి ఉండకూడదు.

3. నవల తమ స్వంత రచనేనని దేనికీ అనుసరణకాని, అనువాదం కాని కాదని రచయిత(త్రి) హామీ రాసి పంపాలి. ఈ హామీలు నవల వ్రాతప్రతిమీదే రాసి ఉండాలి. హామీలేని రచనలు పోటీకి అంగీకరింపబడవు.

4. నవల వ్రాతప్రతిమీద, కవరుమీద, 'డిటెక్టివ్ నవలలపోటీకి' అని స్పష్టంగా రాయాలి. రచయిత (త్రి) పేరు, చిరునామా కూడా వ్రాతప్రతిమీద స్పష్టంగా రాయాలి.

5. రచనలని 'సంపాదకుడు, ఆంధ్ర సచిత్ర వారపత్రిక, 7, తంబుచెట్టి స్ట్రీట్, మదరాసు—1కి' పంపాలి. వ్యక్తుల పేర పంపరాదు.

6. ఉత్తమ రచనకి సంబంధించిన తుది నిర్ణయం ఆంధ్ర సచిత్ర వారపత్రిక సంపాదకునిదే. ఈ విషయమై ఎలాంటి ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపడానికి వీలులేదు. పోటీకి సంబంధించిన ఏ విషయం గురించి ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపే అవకాశం లేదు.

7. బహుమతి పొందని నవలల వ్రాత ప్రతులని మేమే తిప్పి పంపే ఏర్పాటు చేస్తాము. కాని వాటివిషయంలో మేము ఎలాంటి బాధ్యతనీ స్వీకరించలేము. రచయిత(త్రు)లు తమరచనలతో పాటు, తగినన్ని స్టాంపులు అతికించిన స్వంత చిరునామా కల కవర్ని జతపరచనవసరం లేదు.

8. పోటీకి గడువు తేదీ 30—9—1972. ఆ తర్వాత మా కార్యాలయం చేరిన రచనలు పరిశీలించడం జరుగదు.

9. పోటీలో బహుమతి పొందిన డిటెక్టివ్ నవల ప్రచురణ 1973 సంక్రాంతి సంచికలో ప్రారంభిస్తాము.

## ముగింపు తేదీ 30-9-1972

రచయిత(త్రు)లందరూ మాతో సహకరించి ఈ పోటీని జయప్రదం చెయ్యవలసిందిగా కోరుతున్నాము.

## నగ్నసత్యం

ల్లోకి చూస్తున్నాడు వాడు.

నిజం — నా చదువెంత గొప్పది?

వాడి సంస్కారమెంత చిన్నది?

అందరి దృష్టిలో నేనొక పోస్టుగ్రాడ్యుయేటుని. కాని— ప్రపంచం దృష్టిలో, ఒక విధంగా నా దృష్టిలోకూడ భారతదేశంలోని వేలాదిమంది ముష్టివాళ్లలో వీడొకడు.

రెండువందలు నా పర్సులో మూలుగుతున్నా, రెండురూపాయలు యివ్వడం అనవసరమనిపించింది నాకు.

చేతిలో రెండు పైసలు లేకపోయినా, రెండువందల్ని నా కప్పగించడం అత్యవసరంగా భావించాడు వాడు.

బస్సులో ప్రయాణించినంతసేపు నా చదువు, నా పరిస్థితులతో వాణ్ణి కొలిచిన నేను - నిజానికి వాడిముందు నేనెందులో కొరతపడ్డానో స్పష్టంగా యిప్పుడు తెలిసింది. బస్సులో ఆలస్యానికి కలవరం బయలుదేరింది.

'పర్సు దొరకడం మీ అదృష్టం. ఇక రండమ్మా!' అంటున్నాడు కండక్టరు.

వాడి చేతిని అంటీ అంటనట్టు ముట్టుకొని బస్సువైపుకి నడిచాను.

ఉన్నట్టుండి వెనక్కి తిరిగి చూశాను. నేను చేయనిపనికి వాడికళ్ళు కాంతితో మెరుస్తున్నాయి.

పర్సు తెచ్చినందుకు ప్రతిఫలాన్ని యిచ్చి వాడి సంస్కారాన్ని కించపరచని సంస్కారం నాలో వాడ్ని చూశాక వచ్చినందుకు నా మేల్కొన్నందుకు నా మనస్సు తృప్తిగా మూలిగింది.

వాడి కళ్లల్లోని కాంతికి అర్థం అదే! ఆ అర్థాన్ని అర్థంచేసుకొన్న నేను— పోస్టుగ్రాడ్యుయేటుని ధన్యురాల్ని.

బస్సు— అనేకరకాల వినుర్లు చేస్తున్న మనుష్యులని మోస్తూ కదిలింది.

ఎప్పుడూ కూడ జీవితానికి, చదువుకి సంబంధం లేదనే మా లెక్చరర్ మాటలు నా చెవుల్లో గింగురు మంటున్నాయి.

అవును — చదువుకి, సంస్కారానికి నింగికీ నేలకీ వున్నంత దూరం.

నిజం— ఇది నగ్నసత్యం!!! ●

29—9—72